హైడ్రా పేరుతో కూల్చివేతలు సరికాదు

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

కూసుమంచి, (నేలకొండపల్లి), అక్టోబర్ 24: రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హైడ్రా పేరుతో కూల్చి వేతలు చేయటం సరైంది కాదని, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల అమలుపై కాంగ్రెస్‌లో చిత్తశుద్ధి లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం నేలకొండపల్లి మండలం ముఠాపురంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేద ఇండ్లను కూల్చితే సహించేది లేదని పేదల పక్షాన నిలబడి పోరాడుతామని హెచ్చరించారు. దేశంలో బీజేపీ రాజ్యాంగాన్ని తూట్లుపొడుస్తుందని, మతం పేరుతో జరుగుతున్న అనేక ఘటనలు, ఎన్నికల ముందు బీజేపీ చెప్పిన వాగ్దానాలు అమలు చేయటంలో విఫలమైందని దుయ్యబట్టారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు పోతినేని సుదర్శన్, పొన్నం వెంకటేశ్వర్లు, బండి రమేశ్, బుగ్గవీటి సరళ, గువడర్తి నాగేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, కొమ్ము శ్రీను, ఎడవల్లి రమణారెడ్డి, ఏటుకూరి రామారావు, ఇంటూరి అశోక్, లక్ష్మి, ఇంటూరి రాధిక కొండల్‌రావు, నర్సిహారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నాయకుల కనుసన్నల్లో సోషల్ ఆడిట్

వేంసూరు, అక్టోబర్ 24: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా ఏప్రిల్ 1, 2023 నుంచి మార్చి 31, 2024 వరకు ఈజీఎస్ ద్వారా 5.22 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా 1.95 కోట్లతో జరిగిన పనులపై గురువారం ఎంపీడీవో కార్యాలయంలో సామాజిక తనిఖీ నిర్వహించారు. సామాజిక తనిఖీ అనంతరం జరిగిన సమావేశం నిర్వహించారు. సోషల్ ఆడిట్ అధికారులు కొందరు రాజకీయ నాయకుల కన్నుసన్నల్లో చెప్పిందేవేదం అన్నట్లు నడుచుకున్నారు. దీనిపై పలుగ్రామాల నుంచి వచ్చిన ఉపాధి కూలీలు అధికారుల తీరుపట్ల అసహనం వ్యక్తం చేశారు. సోషల్ ఆడిట్ పూర్తయిన తర్వాత ఎంత రికవరీ అయింది కూడా చెప్పకుండా ఆ అధికారులు వెళ్లిపోయారు. కుంచపర్తి, పల్లెవాడ, వెంకటాపురం, మర్లపాడు గ్రామపంచాయతీల్లో జరిగిన ఉపాధిహామీ పనులపై ఒక ఊరికి సంబంధించిన కొందరు నాయకులు అక్రమాలు జరిగాయంటూ సోషల్‌ఆడిట్ ఆపాలంటూ దరఖాస్తు అందజేశారు. తిరిగి అదే నాయకులు కుంచపర్తిలో ఎలాంటి అవకతవకలు జరగలేదని సోషల్‌ఆడిట్ అధికారులకు చెప్పడంతో తిరిగి కుంచపర్తి పంచాయతీ సోషల్‌ఆడిట్ నిర్వహించారు. దీనిపై 'నమస్తే తెలంగాణ' డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ శిరీషను వివరణ కోరగా ఆయా గ్రామాలకు సంబంధించిన ఉపాధికూలీల దరఖాస్తు ఇవ్వడం వల్ల వాయిదా వేసినట్లు చెప్పడం కొసమెరుపు. సోషల్ ఆడిట్‌లో విజిలెన్స్ అధికారులు, ఆమోడ్స్ మాన్, క్వాలిటీ కంట్రోల్ అధికారులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

3న ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

ఎర్రుపాలెం, అక్టోబర్ 24: నవంబర్ 3న ఖమ్మంలోని చెరుకూరి మామిడితోటలో తెలంగాణ ఎంప్లాయీస్ గెజిటెడ్ ఆఫీసర్స్, వర్కర్స్, పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా సకల ప్రభుత్వ ఉద్యగులు, కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు టీఎన్జీవో ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగాల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం సమ్మేళనానికి సంబంధించిన గోడ పత్రికలను తహసీల్దార్ ఎం ఉషాశారద, ఎంపీడీవో ఎం సురేందర్‌నాయక్ తహసీల్దార్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మధిర యూనిట్ వైస్‌ప్రెసిడెంట్ పీటీ కిరణ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం, ఆగస్టు 24: నవంబర్ 3వ తేదీన ఖమ్మంలో జరిగే సకల ఉద్యోగుల సమారాధనను జయప్రదం చేయాలని తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కృపా ఉషశ్రీ తెలిపారు. గురువారం ఆసుపత్రిలో సకల ఉద్యోగుల సమారాధన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సై జగదీశ్, టీఎన్‌జీవోల సంఘం నాయకులు జడ్ఎస్ జైపాల్, బుసా చంద్రశేఖర్, బిట్లా ప్రవీణ్, ఎస్సై జగదీశ్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఎర్రుపాలెం, అక్టోబర్ 24: మండలంలోని మీనవోలు పెట్రోల్‌బంక్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా కంచికర్ల గ్రామానికి చెందిన వేముల దుర్గారావు (40) మధిర నుంచి బైక్‌పై కంచికచర్ల వైపు వెళ్తుండగా ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి పడితీవ్రగాయాలు కావడంతో అంబులెన్స్‌లో మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతను మృతిచెందాడని వైద్యులు తెలిపారు. మృతుడి వద్ద రూ.56,400 నగదు ఉండడంతో ఆ మొత్తాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ నర్సు ఉమకు అప్పగించినట్లు అంబులెన్స్ పైలెట్ మణికుమార్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కృష్ణారెడ్డి తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పీ వెంకటేశ్ తెలిపారు.

కూసుమంచి మండలంలో వ్యక్తి ..

కూసుమంచి, అక్టోబర్ 24: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని మల్లేపల్లిలో గురువారం చోటుచేసుకుంది. మండలంలోని జుర్రుల్‌రావుపేట గ్రామానికి చెందిన ఐతం అనీల్ నేలకొండపల్లిలో ఫంక్షన్‌కు వెళ్లి వస్తుండగా మల్లేపల్లి వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కూసుమంచి ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఎక్సైజ్‌స్టేషన్‌లో వాహనాల వేలం

కారేపల్లి, అక్టోబర్ 24: మండల పరిధిలోని కారేపల్లి క్రాస్‌రోడ్‌లోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ద్విచక్రవాహనాల వేలం నిర్వహించారు. జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి వి.వేణుగోపాల్‌రెడి పర్యవేక్షణలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన రెండు మోటర్ సైకిళ్లను వేలం వేశారు. వేలం లో ముగ్గురు పాల్గొనగా పవన్ అనే యువకుడు రూ.43 వేలకు హీరో హోండా షైన్‌ను దక్కించుకున్నాడు. కార్యక్రమంలో సీఐ ఎం.ప్రశాంతి, ఎస్సై డి.వసంతలక్ష్మి, సిబ్బంది బి.రాములు, వెంకటేశ్వర్లు, విజయ్, మదార్‌సాహెబ్, జాన్‌పాషా, సతీశ్, వెంకటేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అధికారులు సమర్థంగా విధులు నిర్వర్తించాలి

- కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలను గుర్తించాలి
- కొత్తగా ఒక్క అక్రమ నిర్మాణం జరిగినా అత్యంత కఠిన చర్యలు
- మున్సిపల్ కార్యకలాపాల సమీక్షలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, అక్టోబర్ 24:ఖమ్మం నగరపాలక సంస్థ అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలను గుర్తించాలని సూచించారు. కొత్తగా ఒక్క అక్రమ నిర్మాణం జరిగినా అత్యంత కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఖమ్మం నగరపాలక సంస్థ కార్యకలాపాలపై అదనపు కలెక్టర్ శ్రీజ, కేఎంసీ కమిషనర్ అభిషేక్‌లతో కలిసి స్థానిక కేఎంసీ కార్యాలయంలో గురువారం ఆయన సమీక్షించారు.

పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ విధానం, ఖాళీ స్థలాలు, డ్రెయిన్ల మరమ్మతు పనుల గుర్తింపు, పారిశుధ్య కార్మికుల హాజరు, అక్రమ నిర్మాణాల సర్వే, వాణిజ్య భవనాల పన్ను అసెస్మెంట్, పన్ను వసూలు వంటి పలు అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో చాలా వరకు పారిశుధ్య సిబ్బంది లెక్కలు తప్పుగా నమోదవుతున్నాయని అన్నారు. క్షేత్రస్థాయిలో పద్ధతి మార్చుకోని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారిశుధ్య ప్రణాళిక పకడ్బందీగా జరగాలని ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ విభాగంపై కలెక్టర్ సమీక్షిస్తూ.. అక్రమ నిర్మాణాల సర్వే చేపట్టాలని, నిర్మాణ దశలో ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని సూచించారు.

5న ప్రజాభిప్రాయ సేకరణ ..

'స్థానిక సంస్థల్లో వెనుకబాటుతనం' అనే అంశంపై వచ్చే నెల 5న కలెక్టరేట్‌లో ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు,కుల సంఘాల నాయకులు, మేధావులు హాజరై వారి అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు.

మానవతా దృక్పథంతో రూ.10 వేల సాయం

మతిస్థిమితం కోల్పోయి తిరిగి కోలుకొని సొంతూరు వెళ్తున్న ఓ మహిళకు.. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మానవతా దృక్పథంతో రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఏపీలోని ప్రకాశం జిల్లా పొంగులూరుకు చెందిన 35 ఏళ్ల దాసరి రమాదేవి.. మతిస్థిమితం కోల్పోయి ఖమ జిల్లా పెద్దగోపతి గ్రామంలో తిరుగుతుండగా.. పోలీసులు ఆమెను అన్నం ఫౌండేషన్‌కు అప్పగించారు. సపర్యలు, చికిత్స అనంతరం రెండున్నరేళ్ల అనంతరం ఆమె కోలుకొని తన కుటుంబ వివరాలు తెలిపింది. దీంతో అన్నం ఫౌండేషన్ ఫౌండర్ శ్రీనివాసరావు.. కేఎంసీ కార్యాలయంలో కలెక్టర్ సమక్షంలో రమాదేవిని ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఖర్చుల నిమిత్తం ఆమెకు కలెక్టర్ రూ.10 వేల సాయాన్ని అందించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు షఫీ ఉల్లా, కృష్ణలాల్, వసుంధర, విజయానంద్, సాంబయ్య, శ్రీనివాసరావు, కే.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో న్యాక్ టీం పరిశీలన

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 24: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను న్యాక్ బృంద సభ్యులు గురువారం పరిశీలించారు. ఐదేళ్లకు ఒకసారి సందర్శించి మౌలిక సదుపాయాలు, పలు అంశాలను పరిశీలించి న్యాక్ గ్రేడ్‌ను ప్రకటిస్తారు. దానిలో భాగంగా గురు, శుక్రవారాల్లో కళాశాలల్లో ముగ్గురితో కూడిన బృందం పర్యటిస్తోంది. వీరిలో చైర్మన్‌గా డాక్టర్ పురుషోత్తంనాయక్, మెంబర్ కోఆర్డినేటర్‌గా డాక్టర్ చంద్రికాలయం, మెంబర్‌గా డాక్టర్ జోసెఫ్, కళాశాల విద్యా కమిషన్ నుంచి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్రసింగ్ ఉన్నారు. కళాశాలలో 2018 నుంచి 202 వరకు జరిగిన అన్ని అంశాలను పరిశీలించారు. కళాశాల ఆవరణ సహా అన్ని విభాగాలను సందర్శించారు. విద్యార్థులతో, పూర్వ విద్యార్థులతో, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రాకేశ్ శ్రీరామ తదితరులు పాల్గొన్నారు. అనంతరం న్యాక్ బృంద సభ్యులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.

జేడీ సమీక్ష..

న్యాక్ పరిశీలనలో పాల్గొనేందుకు వచ్చిన కళాశాల విద్య జేడీ డాక్టర్ రాజేందర్‌సింగ్ తొలుత కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులతో సమీక్ష నిర్వహించారు. కళాశాల నిర్వహణ, పరిసరాలు పలు అంశాలపై చర్చించారు. గత గ్రేడింగ్ కంటే ఉన్నతమైన గ్రేడింగ్ వచ్చేలా పనిచేయాలని సూచించారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

తిరుమలాయపాలెం, అక్టోబర్ 24: మండలంలోని తిరుమలాయపాలెం, దమ్మాయిగూడెం ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో గురువారం వ్యవసాయ సహాయ సంచాలకులు బీ సరిత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రతి డీలరు పీవోపీ మిషన్ల ద్వారా ఎరువుల అమ్మకాలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం లైసెన్స్‌లు, బిల్లు బుక్కులు, స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నారెడ్డి సీతారామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

24పీఎన్‌బీ1ః ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

ఎరువులు, పురుగుమందుల షాపుల తనిఖీ

పెనుబల్లి, అక్టోబర్ 24: మండలంలో ఎరువులు, పురుగు మందుల షాపులను జిల్లా వ్యవసాయ అధికారి ధనసిరి పుల్లయ్య, సత్తుపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం తనిఖీ చేశారు. దుకాణాల్లో ఎరువుల నిల్వలు, ఫెర్టిలైజర్ ఇన్వెస్టరీ వెరిఫికేషన్ సిస్టమ్ యాప్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి, ఖమ్మం జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు తదితరులు పాల్గొన్నారు.

భరతనాట్యంలో 'సర్వజ్ఞ' విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ డైరెక్టర్

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 24: ఖమ్మంలోని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు భరతనాట్యంలో అద్భుత ప్రతిభ కనబర్చారని ఆ పాఠశాల డైరెక్టర్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్ గురువారం తెలిపారు. ఇటీవలి భరతనాట్య పోటీల్లో పాఠశాల విద్యార్థులు వర్ష, లక్ష్మణ్య కుమరేశ్, మాన్వి, ఆద్య, యోగ్నశ్రీ పాల్గొని పురస్కారాలు అందుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను డైరెక్టర్ కే.నీలిమ, ఉపాధ్యాయులు అభినందించారు.

ఉన్నత విద్యే ఉత్తమ సమాజ దీపదారి

తెలంగాణ కళాశాల విద్య కమిషన్ జేడీ రాజేందర్‌సింగ్

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 24: ఉత్తమ సమాజ ప్రగతికి ఉన్నత విద్యే దీపదారిగా ఉండి కీలకమైన భూమికను పోషిస్తుందని తెలంగాణ కళాశాల విద్య కమిషన్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.రాజేందర్‌సింగ్ పేర్కొన్నారు. ఖమ్మంలో గురువారం పర్యటించిన ఆయన.. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లతో ఖమ్మంలోని ఎస్ఆర్‌బీజీఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రతి కళాశాలకు సంబంధించిన ప్రవేశాలు, మౌలిక సదుపాయాల కల్పన, వార్షిక విద్యా ప్రమాణాల తీరు తెన్నులు, సెమిస్టర్ సిలబస్, పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి, ఉపాధి కల్పనా కోర్సుల వివరాలు, విద్యార్థుల హాజరు శాతం తదితర అంశాల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజానికి ఉన్నత మానవ వనరులను అందించడంలో ప్రభుత్వ కళాశాలల పాత్ర అమోఘమైనదని అన్నారు. అలాగే, ఇటీవల అటానమస్ హోదా పొందిన కళాశాలకు కావాల్సిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎస్ఆర్‌బీజీఎన్‌ఆర్ ప్రిన్సిపాల్ జాకీరుల్లా, ఇతర కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులతోనూ ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించారు.

విత్తన మొక్కజొన్న రైతులు ప్రలోభాలకు లొంగవద్దు

కొణిజర్ల, అక్టోబర్ 24: మండలంలో విత్తన మొక్కజొన్న వేసుకోవాలనుకునే రైతులు తప్పనిసరిగా అగ్రిమెంట్ లేకుండా వేసుకోవద్దని, మండలంలో అన్ని గ్రామాల్లో అడ్రస్ తెలియని విత్తన కంపెనీ ఏజెంట్లు తిరుగుతున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని మండల వ్యవసాయ అధికారి బాలాజీ తెలిపారు. గురువారం మండలంలోని అన్నవరం గ్రామంలో మొక్కజొన్న సాగు చేసే రైతులకు అవగాహన కల్పించారు. ఆయా కంపెనీలు ఒక్కొక్క రైతుకు ముందుగా ఎకరాకు రూ.20 నుంచి రూ.30 వేలు ఇస్తామని రైతులను మభ్యపెట్టి ఆశ చూపుతారన్నారు. విత్తన మొక్కజొన్న వేసిన పొలం నుంచి 600 మీటర్ల లోపు మామూలు మొక్కజొన్న వేయకూడదని, ఎవరు అయినా ఒక్క రైతు వేసిన ఈ విత్తన మొక్కజొన్న వేసిన దగ్గరలో ఎక్కడా మామూలు మొక్కజొన్న వేయకూడదన్నారు. మొక్కజొన్న వేసే రైతులు జాగ్రత్తలు పాటించి వేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ప్రియుడు పెండ్లికి నిరాకరించాడని విద్యార్థిని ఆత్మహత్య

తిరుమలాయపాలెం, అక్టోబర్ 24: ప్రియుడు పెండ్లికి నిరాకరించడంతో మనస్థాపం చెందిన ఓ విద్యార్థినీ ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన తిరుమలాయపాలెం మండలంలోని ఏలువారిగూడెంలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఏలువారిగూడేనికి చెందిన కొత్తపల్లి స్పందన(17) మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. ఆమే మహాబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, చిల్లంచర్ల గ్రామానికి చెందిన మాతంగి విష్ణు గత కొంతకాలంగా ప్రేమించుకున్నారు. పెండ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఈ నెల 17వ తేదిన స్పందన చిల్లంచర్ల వెళ్లి తనను పెండ్లి చేసుకోవాలని విష్ణును నిలదీసింది. అతడు పెండ్లికి నిరాకరించడంతో మనస్థాపం చెంది ఆమే ఈ నెల 23వ తేదిన స్వగ్రామమైన ఏలువారిగూడెంలో గడ్డిమందు తగింది. ప్రాణాపాయస్థితిలో ఉన్న ఆమేను చికిత్సనిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్సపొందుతూ ఆమే గురువారం ఉదయం మరణించింది. మృతురాలి తండ్రి రాములు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రాములుకు ఇద్దరు కూతర్లు ఉండగా పెద్ద కూతరుకు వివాహమైంది. మృతురాలు స్పందన చిన్నకూతరు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ఎర్రుపాలెం, అక్టోబర్ 24: ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి మంజూరైన రూ.3.50లక్షల విలువగల చెక్కులను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి గురువారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శీలం ప్రతాపరెడ్డి, బండారు నర్సింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు వెంకటకృష్ణారావు, బండారు రామారావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణాలు అందజేత

ఎర్రుపాలెం, అక్టోబర్ 24: మండలంలోని రాజుపాలెం సొసైటీలో గతంలో పంట రుణాలు తీసుకున్న రైతులకు ఖరీఫ్ రుణాల కింద 57 మంది రైతులకు రుణాలను పెంచి రూ.35 లక్షలను డీసీసీబీ మేనేజర్ దివ్య, సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి గురువారం రైతులకు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుధాకర్, సీఈవో శివారెడ్డి, శ్రీనివాసరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

వైరారూరల్, అక్టోబర్ 24: మండలంలోని తాటిపూడి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నేత, గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ తాతా రంగారావు (79) అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. రంగారావుకు భార్య, ముగ్గురు కుమారులున్నారు. రంగారావు భౌతికకాయానికి మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, పలు పార్టీల నాయకులు నివాళి అర్పించారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 24: ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం బీకేఎంయు వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో పాలకుర్తి వీరయ్య అధ్యక్షతన జరిగిన బీకేఎంయు జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలు 15 సంవత్సరాలుగా ఇళ్ల స్థలాలు కోసం ఎదురు చూస్తున్నారని, అర్హులైన ప్రతిఒక్కరికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఎన్టీఆర్‌కాలనీ, వెంగళరావునగర్ సింగరేణి కారణంగా నష్టపోయిన వారి ఇళ్లకు కొత్త ఇళ్లు నిర్మించేందుకు సింగరేణి సంస్థను ఒప్పించి ప్రతిఒక్కరికీ రూ.5 లక్షలు పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్‌కే రంజాన్‌బీ, ఎస్‌కే హమీద్, అజయ్, రమేశ్, పర్సా శ్రీను, తహిర, నాగమణి పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో అన్నదానం ప్రారంభం

సత్తుపల్లి, అక్టోబర్ 24: పట్టణ శివారులోని జేవీఆర్ పార్క్ ఎదురుగా ఉన్న హరిహరాత్మజ అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం నుంచి 50 రోజుల పాటు స్వాములకు ఉచిత అన్నప్రసాద వితరణను సీఐ కిరణ్, గీత దంపతులు ప్రారంభించారు. తొలుత సీఐ పూజలు చేశారు. తొలి రోజు 450 మంది స్వాములకు మరిడి చంద్రమోహన్, రజిని దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు.

ముత్యాలమ్మ ఆలయ కమిటీ ఎన్నిక

పెనుబల్లి, అక్టోబర్ 24: స్థానిక శ్రీముత్యాలమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం ఆలయ ఆవరణలో జరిగిన సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొర్రా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా మిద్దె స్వామి, కోశాధికారిగా అన్నపురెడ్డి లక్ష్మయ్యలతో పాటు కార్యవర్గ సభ్యులుగా బొర్రా కనకారావు, మల్లెల శ్రీనివాసరావు, బండి వెంకటేశ్వర్లు, బొర్రా నరసింహారావు, గోదా శ్రీనివాసరావు, చీపి వెంకటేశ్వర్లు, కంటే సాయి, చలమాల రాజకుమార్, ఎన్‌వీకే ప్రసాద్, వేముల రవికుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా కమిటీని గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, వెలివెల పుల్లయ్య, పొట్లపల్లి కృష్ణ, రాములు, విఠల్‌రావు, మల్లెల రాజా పాల్గొన్నారు.

పోడుసాగుదారులు ఆందోళన

పెనుబల్లి, అక్టోబర్ 24: మండలంలోని లింగగూడెం గ్రామానికి చెందిన పోడు సాగుదారులు గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. పోడు భూముల్లో వేసిన మామిడిమొక్కలను ఫారెస్టు అధికారులు ధ్వంసం చేశారు. ఆ మొక్కలతో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. 2005 నుంచి పోడు భూములు సాగు చేసుకుంటున్నామని, తాము సాగు చేసుకుంటున్న భూములలో ఉమ్మడిగా మామిడి మొక్కలు నాటి పెంచుకుంటుండగా ఫారెస్టు అధికారులు తమకు కనీసం ఎలాంటి సమాచారం కూడా లేకుండా తెల్లవారుజామున తమ పోడు భూముల్లోకి వచ్చి మామిడి మొక్కలను ధ్వంస చేశారని, భూముల్లోకి వస్తే కేసులు పెడతామని బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఆదుకోవాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

టెండర్ల దాఖలుకు 2 తుది గడువు: ఐటీడీఏ పీవో

ఖమ్మం, అక్టోబర్ 24: ఖమ్మం జిల్లాలో ఉన్న 11 కళాశాల వసతి గృహాలకు డైనింగ్ టేబుళ్లు, డైనింగ్ బెంచీలు, మైక్ సెట్లు, ప్రెజర్ కుకర్లు, అల్మారాలు, వెట్ గ్రైండర్లు సరఫరా చేసేందుకు ఆసక్తి గల టెండర్‌దారులు నవంబర్ 2 లోపు తమ సీల్డ్ ట